క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలోని గాంధీచౌక్ 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఎం.మౌలిక శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో ఎమ్మార్వో ఆఫీస్ రోడ్డు, సాయిరాం థియేటర్ రోడ్డు, మోతీనగర్, బొక్కలగడ్డ, పంపింగ్‌వెల్, ఫిల్టర్ బెడ్, ఆటోస్టాండ్, పెద్దమ్మ తల్లి గుడి, గాంధీచౌక్, పీఎస్ఆర్ రోడ్, సుందర్ మ్యాక్స్ థియేటర్ రోడ్డు, కన్యకా పరమేశ్వరీ దేవాలయం రోడ్, జహీర్‌పుర, బోసుబొమ్మ సెంటర్, మంచికంటినగర్ తదితర ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని తెలిపారు.

ఇల్లెందు క్రాస్‌రోడ్ సబ్ స్టేషన్ పరిధిలో...
నగరంలోని ఇల్లెందు క్రాస్‌రోడ్డు 33/11 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ బి.తావుర్యా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో బైపాస్ రోడ్డు, వేణుగోపాల్‌నగర్, విజయనగర్ కాలనీ, బ్యాంక్ కాలనీ, ఎన్టీఆర్ సర్కిల్, వీడీవోస్ కాలనీ, కవిరాజ్‌నగర్, గట్టయ్యసెంటర్, ప్రశాంతినగర్, వైరారోడ్డు, జెడ్పీ సెంటర్, కోర్టు ఏరియాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఖమ్మంఅర్బన్: నగరంలోని ఖానాపురం పారిశ్రామిక ప్రాంతంలోని సబ్‌స్టేషన్ మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని బల్లేపల్లి విద్యుత్ ఏఈ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. పారిశ్రామిక ప్రాంతం, జయనగర్ కాలనీ, బల్లేపల్లి, బాలపేట, పాండురంగాపురం, అమరావతీనగర్, విద్యానగర్, కైకొండాయిగూడెం, గణేష్‌టౌన్‌షిప్, యూపీహెచ్ కాలనీ, బాలాజీనగర్ , ప్రశాంతినగర్ ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని తెలిపారు.

రేపు నెలనెలా వెన్నెల

ఖమ్మంగాంధీచౌక్: నెల నెలా వెన్నెల 75వ అభ్యుదయ సాంస్కృతిక కదంబాన్ని ఆదివారం సాయంత్రం 6 గంటలకు నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్టు అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ(ఆర్క్స్) అధ్యక్ష, కార్యదర్శులు మోటమర్రి జగన్మోహన్‌రావు, ఏ సుబ్రమణ్య కుమార్‌లు శుక్రవారం ఒ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తాడేపల్లికి చెందిన అరవింద ఆర్ట్స్ కళాబృందం మనస్విని నాటికను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. కళాకారులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

తలసేమియా బాధిత బాలుడికి అండగా...



బాలుడిని పరామర్శిస్తున్న సత్యనారాయణ

రఘునాథపాలెం: ఖమ్మం నాయుడుపేటలోని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న యశ్వంత్‌కు ప్రతీ నెల అవసరమైన రక్తాన్ని జీపీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా అందిస్తామని ట్రస్ట్ చైర్మన్ గుర్రం సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం బాలుడుని పరామర్శించి నిత్యావసర సరుకులు అందించారు. అండగా ఉంటామని బ్రిందా హాస్పిటల్‌లో ఉచిత వైద్యం కల్పిస్తానని తెలిపారు.

నగరంలో సినిమాలు

తిరుమల	లియో
వినోద	భగవంత్ కేసరి
సాయిరాం	భగవంత్ కేసరి
ఆదిత్య	మ్యాడ్
శ్రీనివాస	టైగర్, భగవంత్ కేసరి
సుందర్	గణపత్

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	20	బచ్చలికూర	2
వంకాయ	30		10
బెండకాయ	16	పాలకూర	3
పచ్చిమిర్చి	44		20
కాకర	26	చుక్కకూర	3
బోడ కాకర	80		20
బీర	30	తోటకూర	2
దొండ	20		20
పొట్లకాయ	36	గోంగూర	2
చిక్కుడు	86		10
గోరుచిక్కుడు	30	మెంతికూర	3
క్యాబేజీ	18		20
క్యాలీఫ్లవర్	20	కొత్తిమీర	1
ఆలుగడ్డ	26		20
చామగడ్డ	44	పుదీన	1
క్యారెట్	30		20
క్యాప్సికం	56	-ఖమ్మం వ్యవసాయం	

బైండోవర్‌తో అప్రమత్తత..

- నేర ప్రవర్తనను నిలువరించేందుకు కట్టడి
- హద్దు దాటకుండా చర్యలు



నేలకొండపల్లిలో తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తున్న దృశ్యం

నేలకొండపల్లి: ఎన్నికల నోటిఫికేషన్ అనంతరం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా.. ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేసే లక్ష్యంతో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులంతా అప్రమతమయ్యారు. క్షణం తీరికలేకుండా విధులు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో పలువురిని బైండోవర్ చేస్తున్నారు.

కట్టుబడి ఉంటామని..
ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని ఒప్పందం చేసుకోవటమే బైండోవర్. గతంలో ఎన్నికల సమయంలో గొడవలకు కారణమైన వారు అల్లర్లు సృష్టించే అవకాశం ఉన్న వారు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారు, గుడుంబా, అక్రమ మద్యం, అమ్మకం వివిధ రకాల నేరాలను అలవాటుగా మార్చుకున్న వారు, ఇలా వివిధ అంశాల్లో సమస్యాత్మకంగా మారిన వ్యక్తులను గుర్తించి వారిని తహసీల్దార్ ఎదుట హాజరుపరుస్తారు. అక్కడ బాండ్ పేపరులో పేర్కొన్న రీతిలో ఇకపై (నిర్దేశించిన సమయం వరకు) అలాంటి పనులు చేయబోమని సత్ప్రవర్తనతో ఉంటానని, తప్పు చేస్తే శిక్షార్హుడిని అవుతానని అంగీకరిస్తూ స్వ దస్తూరి చేసి తహసీల్దార్‌కు అందించాల్సి ఉంటుంది. అవసరమైతే ఒకరి పూచీకత్తు సైతం తీసుకుంటారు. దీన్నే బైండోవర్ చేయడం అంటారు. కేవలం ఎన్నికల సమయంలోనే కాదు... ఏ సందర్భంలోనైనా ఇలా చేసేందుకు అవకాశం ఉంది.

ఇచ్చిన హామీని మితిమీరితే..
బైండోవర్ సమయంలో ఇచ్చిన మాటను అతిక్రమించటమే బౌండ్‌డౌన్. వ్యక్తిగతంగా హాజరై, రాత పూర్వకంగా ఇచ్చిన హామీని మీరడమంటే చట్టాన్ని దుర్వినియోగం చేసినట్లే అయితే ఇది క్రిమినల్ కేసు కాదు. పోలీసులకు ఎఫ్ఐఆర్ నమోదు చేసే అవకాశం లేకపోయినా విషయాన్ని తహసీల్దార్‌కు రిపోర్ట్ చేయొచ్చు వాటికి అనుగుణంగా సదరు అధికారి చర్యలు తీసుకోవచ్చు. అదే సమయంలో సదరు బైండోవర్ అయిన వ్యక్తి వివరణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. అధికారి విధించిన శిక్షణ తప్పించుకునేందుకు హైకోర్టును ఆశ్రయించవచ్చు. అయితే ఇదంతా బౌండ్‌డౌన్ చేసిన వారి వివరాలతో పోలీసులు రిపోర్టు చేసినప్పుడే వీలవుతుంది. చాలా సందర్భాల్లో పోలీసులు అంతవరకు వెళ్లలేదు.

తహసీల్దార్ ఎదుటే ఎందుకు..
తహసీల్దార్ అనగానే రెవెన్యూ అధికారే కాకుండా ఆ స్థాయిలో ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అంటే కొంత వరకు న్యాయపరమైన అధికారులు ఉంటాయి. ఈ కారణంగానే పోలీసులు బైండోవర్ చేసే సమయంలో తహసీల్దార్ ఎదుట హాజరుపరుస్తారు. బైండోవర్ తరువాత ఆ వ్యక్తి ప్రవర్తనలో మార్పురాకపోతే సమన్లు జారీ చేసేందుకు జైలు పంపించే అధికారం తహసీల్దార్‌కు ఉంటుంది. తప్పు నేరం బట్టి బైండోవర్ సమయంలో నిర్ధేశించే జరిమానా చెల్లించాల్సి ఉంటుంది.

బైండోవర్‌తో పరుగులు..
ఎన్నికల సమయంలో ఇటు పోలీసులు, అటు ఎక్సైజ్ పోలీసులు బైండోవర్ కేసులు నమోదు చేస్తుంటే నేర చరిత్ర కలిగిన వారు ఉరుకులు, పరుగులు తీస్తున్నారు. పాలేరు నియోజవర్గంలోని మండలాల్లో దాదాపు 1,500 మందికి పైగా వివిధ కేసులకు సంబంధించిన నేర చరిత్ర కలిగిన వారు ఉన్నట్లు సమచారాం. ఇప్పటికే నేలకొండపల్లి ఎక్సైజ్ సర్కిల్‌లో 150 మంది, కూసుమంచిలో 117 మంది, తిరుమలాయపాలెంలో 180 మంది, ఖమ్మం రూరల్‌లో 57 మందిని బైండోవర్ చేశారు. దీని వలన తప్పులు చేయకుండా ఉంటారని బైండోవర్‌తో బంధిస్తున్నారు.

ఎవరినీ వదిలిపెట్టేది లేదు



నేర చరిత్ర కలిగిన ప్రతీ ఒక్కరిని బైండోవర్ చేసి తీరుతాం. ఎవరిని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసుల విధులకు సహకరించాలని కోరారు.

– బీ.సతీష్, ఎస్సై, నేలకొండపల్లి

200 మందికి పైగా బైండోవర్



ఎక్సైజ్ సర్కిల్ లో దాదాపు 200 మందికి పైగా సారా విక్రయాలు, తయారీ దారులు, బెల్ట్‌షాపులు విక్రయించే వారి పై బైండోవర్ కేసులు నమోదు చేయిస్తున్నాం. సారా తయారీ, విక్రయాలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించాం. బెల్ట్‌షాపుల నిర్వాహకుల పై కేసులు నమోదు చేయిస్తున్నాం.

– కుమ్మరి పోశెట్టి, సీఐ, ఎక్సైజ్, నేలకొండపల్లి

అన్యాయాన్ని అరికట్టేందుకే వచ్చా..

- ఆత్మీయ సమ్మేళనంలో మాజీమంత్రి తుమ్మల



మాట్లాడుతున్న తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మంవన్‌టౌన్: ఖమ్మంలో జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టేందుకు తాను వచ్చానని, ఖమ్మం ప్రజలు ప్రశాంతంగా జీవనం కొనసాగించాలని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకాంక్షించారు. శుక్రవారం నగరంలోని టీడీపీ ఆఫీస్ ప్రాంతంలో వాసిరెడ్డి వెంకటచౌదరి నివాసంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాము బందిపోట్లం కామని పట్టపగలు మీముందుకు వచ్చామని, విజయంసాధించి తీరుతామన్నారు. అనంతరం ఆ ప్రాంతంలోని 200 కుటుంబాలు తుమ్మల గెలుపుకు కృషిచేస్తామంటూ మద్దతు తెలిపారు. ఈ సమ్మేళనంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ కమర్తపు మురళీ, చావా నారాయణరావు, మాజీ కార్పొరేటర్, జంగం భాస్కర్, పోట్ల వీరేందర్, నాగండ్ల దీపక్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో...
ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో తుమ్మలతోపాటు జొన్నలగడ్డ రవి, సాధు రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక...
బీఆర్ఎస్ పార్టీ నాయకుడు మామిళ్లపల్లి రాంబాబు, మాజీ కార్పొరేటర్ కుమ్మరి ఇందిరలకు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అంతకుముందు నగరంలోని బోసుబొమ్మ సెంటర్ నుంచి పంపింగ్‌వెల్ రోడ్డు వరకు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బైక్‌ర్యాలీ నిర్వహించారు. పలువురిని తనకు మద్దతు ఇవ్వాలని కోరారు.

పలు డివిజన్లలో పర్యటన...
ఖమ్మంఅర్బన్: నగరంలోని పలు డివిజన్లలో మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం పర్యటించారు. ఈసందర్భంగా ఆయా డివిజన్లలో కార్పొరేటర్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కండవాలు కప్పి స్వాగతించారు. కార్పొరేటర్లు అయిన మల్లీదు వెంకటేశ్వర్లు, మల్లీదు జగన్, లకావత్ సైదుల నివాసాలకు వెళ్లి ముచ్చటించారు. నాయకులు బాలసాని లక్ష్మినారాయణ, సాధు రమేష్‌రెడ్డి, కమర్తపు మురళీ, దద్దుకూరి సత్యనారాయణ, చావా నారాయణరావు, పోట్ల వీరేందర్,గుత్తా వెంకటేశ్వర్లు, యరగర్ల హనుమంతురావు, మందనపు రవీందర్ , నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ సునామీలో బీఆర్ఎస్ గల్లంతు



మాట్లాడుతున్న పొంగులేటి ప్రసాద్‌రెడ్డి

ఖమ్మంరూరల్: ఈఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాల సునామిలో బీఆర్ఎస్ గల్లంతు కావడం తథ్యమని కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సాయిగణేష్ నగర్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణా కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయాన్ని ప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ... మాజీమంత్రి తుమ్మల, నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సారథ్యంలో పాలేరు, ఖమ్మంతో పాటు మిగతా ఎనిమిది నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమన్నారు. మొత్తం పది స్థానాల్లో హస్తం హవానే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు ప్రజల నుండి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తీవ్ర వ్యాఖ్యలకు తెగబడుతున్నారన్నారు. మంత్రి అహంకార తీరును తట్టుకోలేక పలువురు కాంగ్రెస్‌లో చేరారని, ఇంకా కొంతమంది రాబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, కళ్లెం వెంకటరెడ్డి, చింతమళ్ల రవికుమార్, కన్నెటి వెంకన్న, నెల్లూరి భద్రయ్య, బోడా వెంకన్న, ఏ.అశోక్‌నాయక్, మట్టి గురవయ్య, వెన్నపూసల సీతారాములు, గోనె భుజంగరెడ్డి పాల్గొన్నారు.

నేలకొండపల్లి: ఆరు గ్యారంటీలతో అందరికి మేలు జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఎన్నికల క్యాంపు కార్యాలయం ను ప్రారంభించి అనంతరం మండలంలోని తిరుమలాపురం, పైనంపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. నాయకులు శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, గూడవల్లి రాంబ్రహ్మాం, కడియాల శ్రీనివాసరావు, కుక్కల హనుమంతరావు, సుజాత, స్వర్ణ, భూక్యా సీతయ్య, వెంకన్న, చిదుముల జాన్‌రెడ్డి, కడియాల నరేష్, యడవల్లి హుస్సేన్‌గౌడ్, గురునాథం, నరేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ



తనిఖీ చేస్తున్న పోలీసులు

కూసుమంచి: జిల్లా సరిహద్దు నాయకన్‌గూడెం టోల్‌ప్లాజా వద్ద పోలీసులు శుక్రవారం ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. కూసుమంచి సీఐ కంది జితేందర్‌రెడ్డి, ఎస్సై రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది తనిఖీలు చేపట్టారు. కాగా ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా 27 మందిని పోలీసులు తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు.

దాడులు ఆపాలి

ఖమ్మంరాపర్తినగర్: గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులను ఆపాలని తంజిమ్ ఇన్సాఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మహ్మద్ సలాం డిమాండ్ చేశారు. శుక్రవారం ఆ సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మంలో వహిదా మజీద్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి వారు మాట్లాడారు. వెంటనే ఐక్యరాజ్యసమితి జోఖ్యంచేసుకొని పాలస్తీనాలో శాంతి నెలకొల్పాలని కోరారు. ఆవాజ్ జిల్లాకమిటీ కార్యదర్శి ఎండి. గౌస్, మత పెద్దలు ఎండి.రెహమాన్, మీనా అహ్మద్, సలీం, డార్టర్ ఖాసిం భాషా, డార్టర్ ఖలీల్ పాల్గొన్నారు.

రుణమాఫీ నగదును జమచేయాలి

రఘునాథపాలెం: ప్రభుత్వం బోనస్ ప్రకటించి రుణమాఫీ నగదును జమ చేసి, వెంటనే రుణమాఫీ అమలు చేయాలని సీపీఎం ఎంఎల్ ప్రజాపందా ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని వేపకుంట్లలో పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెగుళ్లతో నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోవాలని, పత్తి కింటాలు రూ.18వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. వర్షపాతం వల్ల అన్ని పంటల దిగుబడి తగ్గిన దాన్ని పరిశీలన చేసి నష్టపరిహారం ప్రభుత్వమే నిర్ణయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కేలోతు లక్ష్మణ్, నాయకులు ఆవుల మంగతాయి, జరపల దేవల, మేక రామనాథం, గురుగంటి బాబు, జాటోతు ప్రేమ్‌సింగ్, ధరావత లక్ష్మణ్, సూర్యనారాయణ, ఆడేపు సత్యం, భూక్య శంకర్, మాలోతు బాలు, బాలిన తిరుపతిరావు, లింగబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటిపై దుష్ప్రచారం తగదు

ఖమ్మంరూరల్: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, రాజకీయంగా లబ్ధి పొందడానికే ఇలా ఆయనపై అనవసరమైన అభాండాలు వేస్తున్నారని గిరిజన సంఘం నాయకులు పీఎస్ఆర్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు బాణోత్ చంద్రునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని సాయిగణేష్‌నగర్‌లో గల పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పొంగులేటి గిరిజనులకు ఎప్పుడూ వ్యతిరేకం కాదని, గిరిజనుల సంక్షేమం కోరే వ్యక్తుల్లో ఆయన మొదటి వరుసలో ఉంటారన్నారు. ఈ సమావేశంలో నాయకులు బోడా వెంకన్న, బాణోత్ భాస్కర్, ధరావత్ నారాయణ, ఏ.అశోక్‌నాయక్, రూప్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించండి

కూసుమంచి: బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని గుర్తించి మరోమారు గెలిపించాలని నాయకులు కోరారు. శుక్రవారం మండలంలోని సంద్యాతండా, లాల్‌సింగ్‌తండా, గైగోళ్లపల్లి, బోడియాతండా తదితర గ్రామాల్లో నిర్వహించిన ప్రచార సమావేశాల్లో మాట్లాడారు. పాలేరు అభ్యర్థి కందాల ఉపేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఆత్మా కమిటీ చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి, రైతుబంధు కన్వీనర్ బాణోత్ రాంకుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్ష,, కార్యదర్శులు వేముల వీరయ్య, ఎండీ.ఆసిఫ్‌పాషా, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తెరచుకోని దేవాలయం తలుపులు



ఆలయం బయటే ఉన్న భక్తులు

నేలకొండపల్లి: మండలంలోని చెరువుమాధారం గ్రామంలో శ్రీ అంకమ్మతల్లి దేవాలయంలో అమ్మవారికి నైవేద్యం పెట్టకుండా, నిత్య పూజలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం దేవాలయంకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చినా కానీ పూజారి తలుపులు తీయకపోవడంతో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, భక్తులు అంకమ్మ యూత్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. భక్తులు ఆరుబయటనే మొక్కలు చెల్లించుకున్నారు. దేవాలయం పై నిర్లక్ష్యంగా ఉన్న పూజారి, వారి బంధువులను నిలదీశారు. ఇదేమని అడిగిన వారి పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని వారిపై స్థానిక పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సర్పంచ్ ఈవూరి సుజాత, సొసైటీ చైర్మన్ పగిడిపత్తి శ్రీనివాస్, మాజీ చైర్మన్ ఈవూరి శ్రీనివాసరెడ్డి, యూత్ సభ్యులు సమావేశమై వెంటనే దేవాదాయ శాఖ తమ పరిధిలోకి తీసుకుని నిర్వహణ చేయాలని తీర్మానించారు. దేవాదాయ శాఖ అధికారులకు వినతి పత్రం అందించారు.

బహుజన ముక్తి పార్టీ ఖమ్మం అభ్యర్థిగా రెహమాన్



ఖమ్మం మయూరిసెంటర్: బహుజన ముక్తి పార్టీ ఖమ్మం ఎమ్మెల్యే అభ్యర్థిగా సామాజిక ఉద్యమకారుడు ఖమ్మంకు చెందిన షేక్ అబ్దుల్ రెహమాన్ పోటీ చేయనున్నారు. ఈమేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అంసోల్ లక్ష్మణ్ శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా రెహమాన్ మాట్లాడుతూ.. తనకు అవకాశం కల్పించిన వారిక కృతజ్ఞతలు తెలిపారు. తన గుర్తు మంచంకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

బీఎస్పీ అభ్యర్థి ప్రచారం

నేలకొండపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో పాలేరు బీఎస్పీ అభ్యర్థి డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. పలు గ్రామాల్లో జరిగిన సభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు పీ.సీ.వీరస్వామి, బొడ్డు బాబురావు, పటేల్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు

తిరుమలాయపాలెం: మండలంలో పిండిప్రోలు పంచాయతీ పరిధిలోని పాపాయిగూడెంలో మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై స్థానిక పోలీస్‌స్టేషన్ శుక్రవారం కేసు నమోదు అయ్యింది. గ్రామానికి చెందిన సొంటి బ్రహ్మం అనే వ్యక్తి ఇంట్లో సోదాలు చేయగా ఏడు క్వార్టర్లు, మూడు బీర్లు లభించాయని, గ్రామాల్లో మద్యం విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై వరాల శ్రీనివాస్ తెలిపారు.


ఏడోరోజుకు బతుకమ్మ సంబురాలు

బతుకమ్మ సంబురాలు మహిళలు ఘనంగా నిర్వహించుకుంటున్నారు. శుక్రవారం ఏడోరోజు కావడంతో వేపకాయల బతుకమ్మను పూజించారు. ఈ సందర్భంగా వివిధ పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడి సందడిచేశారు. వేపపండ్ల రూపంలో బియ్యం పిండిని నైవేద్యంగా సమర్పించారు.


– సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంరాపర్తినగర్: బతుకమ్మల వద్ద మహిళలు



కామేపల్లి: బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మహిళా అధికారులు



నేలకొండపల్లిలో..

అమ్మవారికి ప్రత్యేక పూజలు

దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఈ మేరకు శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అలంకరణలో అమ్మవారు దర్శనమివ్వగా భక్తులు కుంకుమ పూజ, అభిషేకాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



తిరుమలాయపాలెం: సుబ్లేడులో పూజలు నిర్వహిస్తున్న కందాల విజయమ్మ, మహిళలు



ఖమ్మంరూరల్: భక్తులతో కలిసి కోలాటమాడుతున్న ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి



నేలకొండపల్లి: కుంకుమ పూజల్లో మహిళలు



కూసుమంచిలో..



ఖమ్మంఅర్బన్: మధురానగర్‌లో..



రఘునాథపాలెం: వీవీపాలెంలో కుంకుమపూజలు



ఖమ్మంగాంధీచౌక్: గుట్టపై సరస్వతీ దేవి అలంకరణలో ..



జమ్మిబండపై అమ్మవారు..



శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహాలక్ష్మీ దేవి అలంకరణలో అమ్మవారు